

అందోల్ నియోజకవర్గం డాకూర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, వేదికపై మంత్రి హరీశ్‌రావు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు

# అందోల్.. జనం ఫుల్

## అందోల్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్




- వేలాదిమంది జనంతో కిక్కిరిసిన సభాప్రాంగణం
- కరతాల ధ్వనుల మధ్య సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు


తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించిన ఏపూరి సోమన్న


సీఎం కేసీఆర్ ప్రసంగానికి ఆనందం వ్యక్తం చేస్తున్న ముస్లింలు


సీఎం కేసీఆర్‌కు టోపీ పెట్టి దట్టి కడుతున్న ముస్లింలు


సభలో సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు మాటామంతి

**అందోల్ గులాబీవనంగా** మారింది. తండాలు, పల్లెలు, పట్టణాల తోవలన్నీ అందోల్‌కే దారితీశాయి. మహిళలు, రైతులు, యువకులు, వృద్ధులు ఉత్సాహంగా తరలిరావడంతో గులాబీ జాతర సాగింది. సంగారెడ్డి జిల్లా అందోల్‌లో సోమవారం సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సభకు సబ్బండ వర్గాల ప్రజలు వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. సభలో జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలు మార్మోగాయి. కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు. మంత్రి హరీశ్‌రావు, అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలను ఉత్సాహపరిచారు. బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జై తెలంగాణ, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు.

*– అందోల్ నెట్‌వర్క్, నవంబర్ 27*


వేదికపై డ్యాన్స్ చేస్తున్న నాయకులు


సభలో చిందులు వేస్తున్న యువకులు


అభిమాన నేతను చూసిన ఆనందంలో...


అందోల్ నియోజకవర్గం డాకూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం